తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
03 మే 2024
పేజీలు : 08
Follow :





## మెదక్ ఉమ్మడి జిల్లాపై
# బీజేపీ అగ్ర నేతల నజర్

- జిల్లాలో వికసించనున్న కమలం
- సిద్దిపేటలో షా, సంగారెడ్డిలో నరేంద్రుడి సభలు
- ఓటర్లలను ఆకట్టుకునే ప్రసంగాలు
- క్యాడర్‌తో పాటు నాయకుల్లో ఉత్సాహం
- బీబీ, రఘునందన్‌లను గెలుపించాలని దిశానిర్దేశం

సంగారెడ్డిప్రతినిధి, మే 2(జనంసాక్షి)
లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ మెదక్,జహీరాబాద్ లోక్‌సభల గెలుపుపై బీజేపీ ప్రత్యేక ఫోకస్ పెట్టింది. గెలుపే లక్ష్యంగా బీజేపీ అగ్రనేతలు పర్యటించారు. సభలు, సమావేశాలు నిర్వహించి క్యాడర్‌లో జోష్ నింపారు. రెండు పార్లమెంట్‌లపై కాషాయ జెండాను పాతేందుకు ప్రత్యేక వ్యూహాలు రచించారు. అందులో భాగంగానే సిద్దిపేటలో అమిత్‌షా, సంగారెడ్డి జిల్లాలో ప్రధాని నరేంద్రమోదీ పర్యటనలు చేశారు. బీబీ పాటిల్, రఘునందన్‌రావులను గెలిపించాలంటూ పిలుపునిచ్చారు.

మెయిన్‌లో

## నాడు వందల్లో
# నేడు పదుల్లో

### కొండాపూర్ ప్రచారంలో పలుచబడ్డ బిఆర్ఎస్ శ్రేణులు



- ప్రచారానికి దూరమవుతున్న కార్యకర్తలు
- పార్టీ మారెందుకు సిద్ధంగా ఉన్నా బిఆర్ఎస్ లీడర్లు

కొండాపూర్ మే 2 (జనం సాక్షి)
మండల కేంద్రంలోనీ కొండాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ మండల నాయకులు గడప గడప ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పార్టీ ప్రచారానికి వందల్లో పాల్గొనేవారు అధికారం కోల్పోయాక వందల నుండి పదికి చేరుకుంది. బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట రామిరెడ్డికి మద్దతుగా కొండాపూర్ మండలంలో పలు గ్రామాలలో బుధవారం ప్రచారం చేశారు. కొండాపూర్ మండల కేంద్రంలో ప్రచారం చేసేటప్పుడు కార్యకర్తలు గ్రామస్తులు కలిసి వందల్లో ఉండేవారు. మండల కేంద్రంలోని కొండాపూర్ గ్రామ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రసంగించేటప్పుడు ఇరవై మంది కంటే తక్కువ ఉన్నను ప్రచారం కొనసాగించారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో కొండాపూర్ మండలం నుండి బిఆర్ఎస్ పార్టీకి ఓటింగ్ తగ్గే అవకాశం ఉన్నట్లు కనిపిస్తుంది. బీఆర్ఎస్ నాయకులు ఏ పార్టీల వైపు మొగ్గు చూపుతున్నారో చూడాల్సిందే.

## సీఎం పర్యటన ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**వనపర్తి బ్యూరో మే 02 (జనం సాక్షి)**
రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కొత్తకోటలో జరుగు కార్నర్ మీటింగ్‌కు సంబంధించి కొత్తకోట చౌరస్తాను, హెలిప్యాడ్, విఐపి పార్కింగ్, ట్రాఫిక్ రూట్లు సభా స్థలికి వచ్చి వెళ్లే దారులు జనరల్ పార్కింగ్ ప్రదేశాలను జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి, పరిశీలించారు. ఆనంతరం బందోబస్తు పరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఏఆర్ వీరా రెడ్డి, డిఎస్పి వెంకటేశ్వరరావు కొత్తకోట సిఐ రాంబాబు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు ఎస్.ఐ మంజునాథ్ రెడ్డి ఉన్నారు.




## అభివృద్ధి కోసం అరుణమ్మను గెలిపించండి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
పాలమూరు అభివృద్ధి కోసం ఎంపిగా డి కే.అరునమ్మను గెలిపించాలని జిల్లా కేంద్రంలోని 17వ వార్డులో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామా జి బిజెపి నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను వివరిస్తూ మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్త వేసి అరుణ మ్మను ఎంపిగా గెలిపించి భారతీయ జనతా పార్టీకేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేతన్, ఉమాకాంత్, కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.





## నీలం మధును గెలిపించాలని కోరుతూ మహంకాళి దేవాలయంలో పూజలు

**తూప్రాన్ మే 2(జనం సాక్షి):**
మెదక్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న అభ్యర్థి నీలం మదు భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి కాంగ్రెస్ వర్గీల ఆధ్వర్యంలో తూప్రాన్‌లోని మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. నిల మధును గెలిపించడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఆయన సమక్షంలో టిఆర్ఎస్ బిజెపి నుండి వచ్చిన కార్యకర్తలకు పార్టీలోకి కండువగపిస్తాదిం చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కౌన్సిలర్ రవీందర్ గుప్త, కృష్ణ, నాగరాజు, వీర్ కుమార్ గౌడ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## యువకుడి కాలు తొడలో గుచ్చుకున్న చెట్టుకొమ్మ

### జిల్లాలో ఆశ్చర్యానికి గురిచేసిన ఘటన

### సహాయ చర్యలు చేపట్టిన ఎస్ఐ చంద్రకాంత్

**మానవపాడు, మే 2 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల పరిధిలోని అమరవాయి గ్రామంలో.. చెట్టుకొమ్మ తొడలో గుచ్చుకొని ఓ యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం మండల పరిధిలో చోటుచేసుకుంది.. మానవపాడు మండలం మద్దూరు గ్రామానికి చెందిన మాలిక్ (28) తొడ భాగంలో చెట్టుకొమ్మ ఇరుక్కుంది. తీవ్రంగా గాయపడి 20 నిమిషాల పాటు నొప్పిని భరిస్తూ కేకలు పెడుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాడు.. సంఘటన స్థలానికి ఎస్సై చంద్రకాంత్.. గ్రామస్తులు చేరుకొని కట్టెలు కోసే రంపం తో తొడలు ఇరుక్కున్న చెట్టుకొమ్మను అలాగే ఉంచి అటు ఇటు కోశారు. ఎస్సై చంద్రకాంత్ ట్రాఫిక్ నిలవకుండా సహాయ చర్యలు చేపట్టారు. తొడలో ఇరుక్కున్న చెట్టుకొమ్మ బయటికి రాకపోవడంతో హుటాహుటిన మానవపాడు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.. మాలిక్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## పాలిసెట్ అర్హత పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

**సంగారెడ్డి ప్రతినిధి, మే 2 (జనం సాక్షి)**
పాలిటెక్నిక్ విద్యను అభ్యసించేందుకు ఆసక్తిగల విద్యార్థులు పాలిసెట్ అర్హత పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 7 వ తేదీ వరకు గడవు ఉందని సంగారెడ్డి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. డిపార్ట్మెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు మే 24వ తేదీన అర్హత పరీక్షను నిర్వహిస్తారని పరీక్షకు దరఖాస్తు రుసుం ఎస్సీ, ఎస్టిలకు రూ.250, ఇతరులకు రూ.500చెల్లించి దరఖాస్తు చేసుకోవలని సంగారెడ్డి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

# దేవుడు గుడిలో ఉండాలి:భక్తి గుండెల్లో ఉండాలి

## మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

**బిజినేపల్లి మే 2 (జనం సాక్షి)**
పార్లమెంటు ఎన్నికల సమయంలో బిజెపి పార్టీ మతాల మధ్యన చిచ్చు పెడుతూ గుడిలో ఉండవలసిన దేవుని రోడ్ల మీదకి తెచ్చి రాజకీయాలు చేయడం విడ్డూరంగా ఉందని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. గురువారం నాడు మండలంలోని లింగాసాయనపల్లి. వసంతపూర్. మంగనూరు, లట్టుపల్లి, గంగారం గ్రామాలలో బి ఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపుకై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్



ప్రభుత్వం 100 రోజుల లోపే ఆరుగ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి నేటి వరకు కూడా ఒక్క హామీ నెరవేర్చలేదని ప్రజలకు గుర్తించుకోవాలన్నారు. రైతులకు రెండు లక్షలరుణమాఫీ చేయకుండా ఏ ముఖం పెట్టుకొని ప్రజల ముందుకు వస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటినుండి గ్రామాలలో సాగునీరు. త్రాగునీరు. విద్యుత్ అందడం లేదని అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో గ్రామాలలో చెరువులను సాగు నీటితో నింపుకొని పంటలను పుష్కలంగా పండించుకుని బ్రతికే వారం అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కష్టాలు తప్పవని ఆనాడే చెప్పానని ఇప్పుడు మనందరం కూడా కళ్ళతో చూస్తున్నామని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, మహేశ్వర్ రెడ్డి, పులేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, ఎంపీటీసీ బాలస్వామి వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

**శ్రీరంగాపూర్ మే 2 (జనం సాక్షి)**
పెబ్బేరు మండలం యాపర్ల మాజీ ఎంపీటీసీ సభ్యులు విక్రమ్ గౌడ్ , సుగురు మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్ ,బున్యదిపురం విజయ్ గౌడ్ గ్రామాల నుంచి వారి బృందం పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు శ్రీరంగాపురం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యులు దామోదర్ గౌడ్ వారి బృందం మండల అధ్యక్షులు రాముల్ యాదవ్ ఆధ్వర్యంలో వనపర్తి మండలం చిట్యాల గద్వాల సురేష్ పెద్దగూడెం గ్రామం చెందిన చిన్నపాగ చందు వారి బృందం పెద్ద సంఖ్యలో 450 మంది మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు హైదరాబాదులో గాంధీ భవన్ నందు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ఏఐసీసీ కార్యదర్శి లిడాక్టర్ జిల్లేల ఆదిత్య రెడ్డి ఏఐపిసికోఆర్డినేటర్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ కండువా కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ క్యాంపెనింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ వరంగల్ రవి, పెబ్బేరు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు, శ్రీరంగాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర నాయుడు,తోమలపల్లి కృపాకర్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి



రాంపురం సహదేవుడు, జగన్మోహన్ రెడ్డి వంశీ నాగిరెడ్డి, పాతపల్లి చంద్రశేఖర్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్, కే వెంకటయ్య నాయుడు, బున్యదిపురం నరేందర్, విజయ్ గౌడు, విజయ్ శెట్టి, సూగురు శివ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్, కోటయ్య చిట్యాల, సురేష్ గౌడ్, చరణ్ ఎన్ఎస్‌యుఐ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్ రామ్ రెడ్డి ఘన విజయం ఖాయం

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సయ్యద్ రహీముద్దీన్

**దౌల్తాబాద్ మే 2(జనం సాక్షి)**
ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి ఘన విజయం సాధించడం ఖాయమని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ రహిమోద్దిన్ పేర్కొన్నారు. మండలంలోని గాజులపల్లి, దొమ్మాట గ్రామాలలో గ్రామీణ ఉపాధి హామీ పనులు జరిగే వద్దకు వెళ్లి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. దౌల్తాబాద్ గడ్డ..గులాబీ గడ్డ అని,



వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అల్లిశేఖర్ రెడ్డి, ఎంపీటీసీల పోరం అధ్యక్షులు బండారు దేవేందర్, మండల కో ఆప్షన్ సభ్యులు హైమద్, మాజీ సర్పంచులు అప్పవారు శ్రీనివాస్, కొమ్మెర పూజిత వెంకటరెడ్డి, దార సత్యనారాయణ, దొమ్మాట గాజులపల్లి ఎంపీటీసీ(మాజీ సర్పంచ్) గన్నమనేని లక్ష్మి మోహన్ రావు, మండల యువజన అధ్యక్షులు నర్ర రాజేందర్, మండల వైస్ ప్రెసిడెంట్ నర్ర సత్యం, గ్రామ కమిటీ అధ్యక్షులు బోల్లి చంద్రం, సల్ల స్వామి,నాయకులు కొలుగూరి బాల్రెడ్డి, దాసరి సత్తయ్య, దాసరి రాములు, మద్ది బిక్షపతి, బాసంగారి నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్వి బిఆర్ఎస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## భారత దేశ అభివృద్దే బిజెపి లక్ష్యం

**నారాయణపేట జిల్లా బ్యూరో మే 2(జనం సాక్షి) :**
భారత దేశ అభివృద్దే బిజెపి లక్ష్యమని ఆసంకల్పంతో ప్రతి ఒక్కరూ పని చేయాలని జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు అన్నారు.గురువారం నారాయణపేట ఎస్సీ వాడలో బిజెపి మేనిఫెస్టోను ప్రతి ఇంటికి చేరవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరుసగా మూడో సారి కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ప్రజలు సంకల్పంతో ఉన్నారని అన్నారు.ఆసంకల్పాన్ని అందిపుచ్చుకుని ప్రజలకు కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూడాలని అన్నారు.బిజెపి మేనిఫెస్టో అందరికీ యోగ్యంగా ఉందని అన్నారు.ప్రధాని నరేంద్రమోడీ దేశ రక్షణ,సనాతన ధర్మ రక్షణ,అన్ని వర్గాల అభ్యున్నతి కట్టుబడి పని చేస్తున్నారని అన్నారు. ఈ సారి 4 వందలకు పైగా సీట్లు ఇచ్చి మూడో సారి ప్రధానిగా నరేంద్ర మోడీని చేసేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా నాయకులు ఆశప్ప,కృష్ణ, లక్ష్మణ సుజాత,బాబు తదితరులు పాల్గొన్నారు.



## మేఘన్న చేయూత

**శ్రీరంగాపూర్ మే 2 (జనం సాక్షి)**
శ్రీరంగాపురం మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామానికి చెందిన కురుమన్న నాయుడు మరణించడం జరిగింది. ఇట్టి విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ మేఘన్న చేయూత క్రింద ఆర్థిక సాయం చేయవలసిందిగా వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తుడిమేఘా రెడ్డి నాయకులను ఆదేశించడం జరిగింది. మరణించిన కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నాగసానిపల్లి గ్రామ అధ్యక్షులు శ్రీనువాసులు మరియు చిన్న గోవిందు చేతుల మీదుగా మృతుడి భార్యా గొల్లవాలా శివాల కొడుకు గొల్లవాలా చరణ్‌కు 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, ఆశన్న, మాజీ సర్పంచ్ ముత్త ఈశ్వరయ్య, నాగసానిపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాసులు, గ్రామ నాయకులు బాల బ్రహ్మం, రాజశేఖర్, పరుశరామ్, నరసింహ, శేఖర్ నివాళులర్పించారు.

# స్వతంత్ర అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**కృష్ణ మే 02 (జనం సాక్షి)**

మహబూబ్నగర్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి స్వతంత్ర అభ్యర్థి హనుమేష్ ముదిరాజ్ వజ్రం గుర్తుకు అత్యధిక మెజార్టీలో ఓటు వేయాలని కృష్ణ మండలంలో ఉన్న వివిధ గ్రామాలలో గ్రామ ప్రజలకు ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా నిలిచాడు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలంతా సపోర్ట్ చేయాలని కోరారు. ఈనెల మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలు ఓబీసీలకు ఐక్యంతో నన్ను మహబూబ్నగర్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిపించే అవకాశాలు ఉన్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎందుకనగా మహబూబ్నగర్ పార్లమెంటు స్థానానికి పోటీల్లో ఉన్నవారు. బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులంతా అగ్రకులానికి చెందిన కోటీశ్వర లేనని ఆయన వివరించారు. ఓటర్లు





చైతన్యవంతంగా ఉన్నారని కోటీశ్వరులకు ఓటు వేస్తే పరిస్థితి ఇప్పుడు లేదని అన్నారు. కనుక ఓబిసికి చెందిన నన్ను ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓబిసిలంతా ఓటు వేసి నన్ను పార్లమెంటుకు పంపడం ఖాయమని ఆయన తెలిపారు. పార్లమెంటుకు ఇదివరకు ఎన్నికైన వాళ్లంతా ప్రజా సంక్షేమాన్ని ఏ మాత్రం పట్టించుకోవడం లేని వారని వివరించారు మహబూబ్నగర్ జిల్లా కాకుండా పేట జిల్లాలో ఇంతవరకు ఏమాత్రం అభివృద్ధి సాధించలేకపోయారని ఆయన విమర్శించారు. ధనికులకు ఓటు వేసి పార్లమెంటుకు పంపిస్తే వారు వ్యాపారాలను అభివృద్ధి చేసుకునే తప్ప పార్లమెంట్ అభివృద్ధి చేసిన దాఖలు లేవన్నారు. ఉన్నంత చదువులు చదివిన పట్టణం అంతా ఉద్యోగాలు లేక విలవిలాడుతున్న పాలకులకు ఏమాత్రం పట్టదని ఆయన అన్నారు. మక్తల్ నియోజకవర్గంలో వివిధ మండలాలైనా కృష్ణ, మండలం ప్రజారాజ్యం కావాలంటే స్వతంత్ర పార్టీ అభ్యర్థి నైనా డైమండ్ గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీలో గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థిగా నిలిచినాడు. కాబట్టి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలంతా ఏకమై సపోర్ట్ చేయాలని పిలుపునిచ్చారు.



## వీఆర్ఏపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**తూప్రాన్ మే 2(జనం సాక్షి):**

మనోహరాబాద్ మండలం కొండాపూర్ శివారులో పరిశ్రమ మండలిలో అక్రమ బ్లాస్టింగ్ చేస్తున్న విషయం తెలుసుకున్న వీఆర్ఏ హనుమంత్‌పై కొండాపూర్ గ్రామానికి చెందిన బద్రి చిన్న నాగరాజు దాడి చేయగా అతనిపై కేసు నమోదు చేసినట్లు మనోహరాబాద్ ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఇలాంటి అనుమతులు లేకుండా బ్లాస్టింగ్ నిర్వహిస్తున్న నాగరాజుకు సంబంధించిన డాక్టర్ జెసిబి చేసినట్లు తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.



## కబడ్డీ వేసవి శిక్షణ శిబిరంను సద్వినియోగం చేసుకోండి

**శ్రీరంగాపూర్ మే 2 (జనం సాక్షి)**

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వనపర్తి జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీరంగాపూర్ క్రీడా ప్రాంగణంలో కబడ్డీ వేసవి శిక్షణ శిబిరాన్ని బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి నాగేందర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవి సెలవులలో కబడ్డీ శిక్షణ శిబిరాన్ని ఉపయోగించుకొని కబడ్డీ క్రీడల్లో మంచి ప్రావీణ్యాన్ని సంపాదించాలని క్రీడాకారుల ఉద్దేశించి ప్రసంగించారు. వేసవి శిక్షణ శిబిరాన్ని ఈనెల 1 వ తేదీ నుండి 31వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందని 14 సంవత్సరాల లోపు బాల బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శిక్షణా శిబిరం నిర్వాహకులు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల లెక్చరర్ కురుమయ్య ,పాఠశాల ఉపాధ్యాయులు కవి రాజా గౌడ్, నాగేశ్వర్ రెడ్డి ,బి నిరంజన్ ,విజయుడు వ్యాయామ ఉపాధ్యాయుడు నిరంజన్ గౌడ్, హనుమాన్ యూత్ సభ్యులులి గంగాధర్, శివకుమార్, మల్లేష్ మరియు సీనియర్ కబడ్డీ క్రీడాకారులు కబడ్డీ క్రీడాకారులు, క్రీడాకారుల గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం

**దౌల్తాబాద్ మే 2(జనం సాక్షి)**



ఉద్దెర మాటలతో అమలుకాని అమీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను విస్మరించిందని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గురువారం మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో బిఆర్ఎస్ మండల యూత్ నాయకుడు సయ్యద్ ఖలిలోద్దీన్ ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు,వృద్ధులు యువకులు, ప్రజల నుంచి తమ ప్రచారానికి అద్భుతమైన స్పందన వస్తుందన్నారు. మోసపూరిత హామీలు ఇచ్చిన కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని ప్రజలు చెప్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ముత్యం గారి స్వామి, గొల్ల శేఖర్, షాదుల్లా, మంగలి నాగరాజు, నరేష్ ముదిరాజ్, అరవిందు, మధు, వంశీ, కిషన్, రాజు, పద్మిని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కురుమ బిడ్డ క్యామను భారీ మెజార్టీతో గెలిపించండి

### కురుమ సంఘం ఆధ్వర్యంలో పలు గ్రామాలలో ప్రచారం

**చేర్యాల మే 02 (జనం సాక్షి) :**

కురుమల ముద్దుబిడ్డ బీఆర్ఎస్ బోనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కార్యదర్శి మీస సత్యనారాయణ, కురుమ సంఘం చేర్యాల మండల అధ్యక్షులు శెవల్ల రాజయ్య పిలుపునిచ్చారు. గురువారం చేర్యాల మండలంలోని గుర్జకుంట గ్రామంలోని కురుమ కులస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. కురుమలు రాజకీయంగా వెనుకబడిన నేపథ్యంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కురుమలను గుర్తించి క్యామ మల్లేష్ కు భువనగిరి ఎంపీ టికెట్ కేటాయించడం సంతోషకరమన్నారు. పార్లమెంటు లో కురుమ కులస్తులతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పక్షాన తన గొంతుకను వినిపించేందుకు ముందుకు వస్తున్నాడని 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఒక బీసీ బిడ్డగా క్యామ మల్లేష్ ప్రజల పక్షాన పోరాటం చేసే వ్యక్తి అని ఆయన అన్నారు. కెసిఆర్ నాయకత్వంలోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. క్యామ మల్లేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళ



మండల అధ్యక్షురాలు మీస పార్వతి, నంగి సత్తయ్య, నంగి కనకయ్య, బొప్పనపల్లి మల్లేశం, బొప్పనపల్లి అయ్యల్లం, నంగి రాజయ్య, శెట్టే ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జి మన్నెక్రిశాంక్ అరెస్ట్ అక్రమం



### బీఆర్ఎస్వీ మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి నాగరాజ్

**చిన్న శంకరం పేట మే 2 (జనం సాక్షి)**

బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక బీఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టులతో బెదిరించి ఎన్నికల్లో లబ్ధిపొందాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయ త్నిస్తున్నది. విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించడం నేరం కాదు అని. ఉస్మానియా యూనివర్సిటీ హాస్టళ్ల మూసివేతపై సోషల్ మీడియాలో ఫేక్ సర్క్యులర్లు ఉంచారంటూ అక్రమ కేసు నమోదు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా అక్రమంగా అరెస్ట్ చేసిన మన్నె క్రిశాంక్ ను తక్షణమే విడుదల చేయాలి అక్రమ కేసులతో ఉద్యమ యువనాయకుడు ని ఆపలేరు విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించిన సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదు ఎన్ని అరెస్టులు చేయాలని చూసినా ప్రశ్నించిన బీఆర్ఎస్ పార్టీ నాయకుల గొంతుకులను నొక్కి ఇలాంటి తప్పుడు కేసులు పెడుతూ జైల్లో పెట్టడం సరైన పద్ధతి కాదు మీరు ఎన్ని కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదు కచ్చితంగా తెలంగాణ రాష్ట్ర విద్యార్థి సమస్యల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజల హామీల పట్ల నిరంతరం ప్రశ్నించడానికి సిద్ధంగా ఉన్నాం. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల యువత ప్రధాన కార్యదర్శి అత్తిలి నాగరాజ్, కార్యదర్శి రమేష్, సోషల్ మీడియా మండల కో కన్వీనర్ బండారు రవి, చెన్నయ్య పల్లి గ్రామ బీసీ గ్రామ అధ్యక్షుడు బండారు సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంచుతూ ప్రచారం

**చిన్న శంకరం పేట మే 2 (జనం సాక్షి)**



ఖాజాపూర్ గ్రామంలో బూత్ నంబర్ 118,119లలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నరేంద్ర మోది గారి పథకాలను వివరిస్తూ ఉపాధి హామీ కూలీల వద్ద మజ్జిగ పంచుతూ ప్రచారం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆర్ నరేందర్ రెడ్డి బూత్ అధ్యక్షులు కుమ్మరి నాగరాజు కర్రోల రాములు మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు మూర్తి శంకర్ సీనియర్ నాయకులు తిగుళ్ల యాదగిరి పాతూరి లక్ష్మణ్ గౌడ్ కొంసాని శేఖర్ రెడ్డి బొమ్మ కృష్ణమూర్తి కుమ్మరి వేణు శ్రీను మన్నే సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన రేవల్లి,ఘణపురం మండల బిఆర్ఎస్ కార్యకర్తలు

**వనపర్తి బ్యూరో మే 02 (జనం సాక్షి)**

రేవల్లి, ఘణపురం మండల, గ్రామాల్లోని రజక సంఘం, వడ వడ్డేగేరికి చెందిన మహిళా కార్యకర్తలు, రుక్కన్న పల్లి తండా నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గురువారం వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో వీరికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రానున్న ఎంపీ ఎన్నికలలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మల్లు రవికి మీ అమూల్యమైన ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పర్వతాలు, మండల ఇంచార్జ్ సత్యశీల రెడ్డి,సాయి చరణ్ రెడ్డి, సురేష్ గౌడ్, సురేందర్, బాల్రెడ్డి సురేష్ యాదవ్, వెంకటయ్య దేవయ్య, శ్రీనివాసులు, వెంకటస్వామి, పర్మి వెంకటస్వామి శేఖర్ , పర్మి పద్మమ్మ, దాసరి పుల్లమ్మ మహిళా సంఘాల సభ్యురాలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కంకోల్‌లో బీజేపీ ఇంటింటి ప్రచారం

**మునిపల్లి, మే 2:(జనం సాక్షి):**
పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా గురువారం నాడు మునిపల్లి మండలం కంకోల్ లో మండల బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ జహీరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బిబి పాటిల్ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉపేందర్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు అయ్యప్పస్వామి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు చేర్యాలలో ఎమ్మెల్యే పల్లా పర్యటన షెడ్యూల్

**చేర్యాల మే 02 (జనం సాక్షి):**
నేడు శుక్రవారం చేర్యాల మండలంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పర్యటించనున్నారు. మండలంలోని ఉ. 7 గంటలకు వేచరేణి, ఉ. 8గంటలకు కడవేర్గు, ఉ. 9 గంటలకు పోతిరెడ్డి పల్లి, ఉ.10గంటలకు పెద్ద రాజుపేట, ఉ. 11గంటలకు నాగపూరి, మధ్యాహ్నం 12గంటలకు శభాష్ గూడెం గ్రామాలలో పర్యటించనున్నారు. అనంతరం రాత్రి 7గంటలకు చేర్యాల పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పట్టణ నాయకులు, కార్యకర్తల సమావేశానికి హాజరుకానున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.



# దేశం కోసం..ధర్మం కోసం బిజెపికి పట్టం కడదాం

## బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్

**మాగనూరు మే 02 (జనం సాక్షి):**
దేశం కోసం ధర్మం కోసం అభివృద్ధి కొరకు పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా బిజెపిని గెలిపించాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్ కోరారు.ఆయన ఆధ్వర్యంలో గురువారం మాగనూరు మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో దివాలా తీసిన దేశాన్ని ప్రధాని నరేంద్ర మోడీ అకుంఠిత దీక్షతో కృషి చేసి నేడు ప్రపంచ దేశాల సరసన నిలబెట్టారని అన్నారు.అరుణ మ్మను గెలిపిస్తే కేంద్ర మంత్రి అవుతారని జిల్లా అభివృద్ధిలో దూసుకు పోతోందని అన్నారు.ప్రతి ఒక్కరూ బిజెపికి అండగా నిలిచి కేంద్రంలో మూడో సారి బిజెపి అధికారంలోకి తీసుకు రావాలని కోరారు. ఈ ప్రచారంలో మండల నాయకులు రాంగోపాల్ శెట్టి సుమన్, భీమ్ రాజ్, ఆనంద్ గౌడ్, సాయి, బి రవి, నవీన్, యాది, సిద్దు ,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అక్రమంగా తరలిస్తున్న లిక్కర్ పట్టివేత

**మఖ్తల్ మే 02 (జనం సాక్షి)**
మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాగనూరు మండలానికి తాళంకేరి గ్రామానికి చెందిన జి నరసింహులు అనే వ్యక్తి అక్రమంగా లిక్కర్ తరలిస్తుంటే మక్తల్ శివారులో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి 31.200 లీటర్లు, వాటి విలువ 7680 రూపాయల లిక్కర్ పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అక్రమంగా లిక్కర్ తరలిస్తున్న నరసింహులు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు 50వేల కంటే ఎక్కువ నగదు తీసుకువెళ్లరాదని మరియు మద్యం, బంగారం, ఇతర విలువైన వస్తువులను రవాణా చేయరాదని ఒకవేళ అలా చేస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# త్యాగాల చరిత్ర కలిగిన సిపిఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి

- సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు
- సీపీఐ (ఎం) అభ్యర్థి జహాంగీర్ రోడ్ షో



**చేర్యాల మే 02 (జనం సాక్షి) :**
పోరాటాలు, త్యాగాలు చరిత్ర కలిగిన సిపిఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు కోరారు. గురువారం పట్టణంలో సిపిఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ విస్తృత ప్రచారం, రోడ్ షో నిర్వహించారు. అనంతరం సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అధ్యక్షతన కార్నర్ మీటింగ్ కు వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన చుక్క రాములు మాట్లాడుతూ.. దేశంలో బిజెపి నేతృత్వంలోని మోడీ ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ పేదలపై భారాలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో పేదరికం,ఆకలి నిరుద్యోగం, పెరిగిపోయిందని కలిసి ఉన్న ప్రజల మధ్య కుల, మతాల పేరుతో ప్రజల ఐక్యతకు విఘాతం కలిగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను రద్దుచేసి యాజమాన్యాల కనకూలంగా చట్టాలు మార్పులు చేసి కార్మిక వర్గం పొట్టలు కొట్టే విధానాలను అనుసరిస్తున్నారని విమర్శించారు. దళితులు,గిరిజనులు, మైనార్టీలు పేదలపై దాడులు సాగిస్తూ మాతోన్మాద విధానాలను అనుసరిస్తున్న బిజెపిని ఎన్నికల్లో ఓడించాలని, రెండుసార్లు ఎంపీగా గెలిచి ఏమాత్రం అభివృద్ధి చేయని కాంగ్రెస్‌ను ఓడించాలన్నారు. సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్, సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందె బీరయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గొడ్డు బర్ల భాస్కర్, సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, చొప్పరి రవికుమార్, దాసరి ప్రశాంత్, మాజీ సర్పంచ్ తాడూరి రవీందర్, పోలోజు శ్రీహరి, ఇప్పకాయల శోభ, ఎస్ డి ఇబ్రహీం, ఎండి షఫీ, రాళ్ల బండి భాస్కర్, బోయిని మల్లేశం, ఆముదాల రంజిత్ రెడ్డి, నాయకులు బద్దిపడగ కృష్ణారెడ్డి, నారాయణ, బాల నరసయ్య శారద నవీన శిరీష సుంకోజు ప్రశాంత్ లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి

**వనపర్తి బ్యూరో మే 02 (జనంసాక్షి)**
బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం వనపర్తి మండలం సవాయిగూడెం గ్రామంలో దాసరి లక్ష్మారెడ్డి బూత్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి బలపరిచిన అభ్యర్థి భరత్ ప్రసాద్ గెలిపించాలని నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలం గుర్తుకు ఓటు వేసి వేయించి భారీ మెజార్టీతో భరత్ ప్రసాద్‌ని గెలిపించాలని కోరుతూ గ్రామంలో అందని కలుస్తూ నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు కాంగ్రెస్ వ్యతిరేక విధానాలు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయకపోవడం దురదృష్టకరం మహిళలకు 2500 రూపాయలు ఉద్యోగ భృతి పెళ్లి చేసుకున్న (స్త్రీకి అమ్మాయికి) తులం బంగారం అబద్ధాలు చెప్పి కానీ కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రి కావడం ఖాయమని నాగర్కర్నూల్ పార్లమెంట్ సీటును యువకునికి ఇచ్చి గెలిపించాలని వారు కోరారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్లో ముగ్గురు అభ్యర్థులలో సమర్థుడు విద్యావంతుడు ప్రజా సేవలో ముందుండి పనిచేసే యువ నాయకుడు గెలిపించాలని వివరించనైనది నరేంద్ర మోడీ



దేశం కోసం నిత్యం నిరంతరం అభివృద్ధి పథంలో ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని సంకల్పంతో దేశభద్రత సంస్కృతి పట్ల అంకితభవంతో పనిచేస్తున్నారు. నాగర్కర్నూల్ పార్లమెంట్ భరత్ ప్రసాద్ పెద్ద మెజార్టీతో కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కొత్త మధు సింహారెడ్డి, ఎం శ్యాంసుందర్ రెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి, శివ యాదవ్, వడ్డే శంకరయ్య, కావలి బాలరాజ్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల,వయోవృద్ధుల ట్రాన్స్ సెంటర్ల ఓటర్ అవగాహన సదస్సు



**మల్దకల్ మే 2 (జనం సాక్షి)**
మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం దివ్యాంగుల వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్లకు ఓటు వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ జిల్లా అధికారిని సుధారాణి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి జెడ్పి సిఈఓ కాంతమ్మ, జిల్లా స్వీప్ నోడల్ అధికారి సిస్టమేటికె ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రల్ పార్టీస్పెషన్ అధికారి రమేష్ బాబు, డిఆర్డిఓ పిడి నర్సింగ్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు మాట్లాడుతూ..వయోవృద్ధులు,దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు తమ యొక్క విలువైన ఓటును వినియోగించుకుని సామాజిక బాధ్యతలో పాలు పంచుకోవాలని వివరించారు. పోలింగ్ జరిగే బూత్ లలో దివ్యాంగులకు వయోవృద్ధులకు అవసరమైన సదుపాయాలు, త్రాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించబడతాయని వివరించారు, ఓటింగ్ సమయం కూడా పెంచడం జరిగిందన్నారు. ఉదయం సాయంత్రం, ఎండ తీవ్రత తగ్గిన సమయంలో వచ్చి ఓటును తప్పక వినియోగించుకోవాలని సూచించారు. డిడబ్ల్యూఓ సుధారాణి మాట్లాడుతూ.. దివ్యాంగులు వయోవృద్ధులు , ట్రాన్స్ జెండర్ లు వారి విలువైన ఓటును తప్పక వినియోగించుకోవాలి, జిల్లాలో బాల్యవివాహాలు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్,సిడిపిఓ కమలా దేవి,మండల అభివృద్ధి ఎంపీఓ ప్రవీణ్, ఏపిఎం నర్సన్న, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ నాగరాణి, యామిని, సంధ్య, వాసంతి, సీసీలు అంగన్వాడీ టీచర్స్ లక్ష్మీరంగమ్మ ,సురేఖ, మహేశ్వరి, సునీత, పుష్పలత, నవీన, వయోవృద్ధులు దివ్యాంగులు,ఓటర్లు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా సంక్షేమ అధికారిని సుధారాణి

**మల్దకల్ మే 2 (జనం సాక్షి)**
మండల పరిధిలోని నాగర్ దొడ్డి అంగన్వాడి కేంద్రాన్ని గురువారం జిల్లా సంక్షేమ అధికారిని సుధారాణి సందర్శించి ఈసీసీఈలో భాగంగా స్కూల్ డే, అన్యువల్ డేకు హాజరయ్యారు. చిన్నారులతో ముచ్చటించారు. అంగన్వాడీలో టీవీ ద్వారా పిల్లలకు ప్రీ స్కూల్ విద్యా కార్యక్రమాల వీడియోలను చిన్నారులతో కలిసి వీక్షించారు. చిన్నారులు గ్రాడ్యుయేషన్ డ్రెస్ కోడ్‌లో చాలా అందంగా ఆనందంగా ఉన్నారని సంతోషం వ్యక్తపరిచారు. తల్లిదండ్రులను టీచర్ వనజాక్షిని అభినందించారు. ప్రీస్కూల్ మూల్యాంకన పత్రాలను పిల్లలకు అందించారు. ఇట్టి సందర్భనలో ఐసిడిఎస్ సిడిపిఓ కమలాదేవి, డిసిపిఓ నరసింహ, సూపర్వైజర్ నాగరాణి, అంగన్వాడిటీచర్ వనజాక్షి, చిన్నారుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# గ్రామంలో అథ్లెటిక్స్ వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం

మక్తల్ మే 02 (జనం సాక్షి)

నారాయణపేట జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు మక్తల్ మండలంలోని చిన్న గోప్లాపూర్ గ్రామంలో గురువారం అథ్లెటిక్స్ వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని డివైస్ ఓ వెంకటేష్ శెట్టి, ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు బి.గోపాలం ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించినట్లు పిఈటి జయమ్మ తెలిపారు. ఈ సందర్భంగా డివైస్ఓ మాట్లాడుతూ ఎండాకాలంలో బాలబాలికలు సమయాన్ని వృధా చేయకుండా క్రీడల్లో రాణించుటకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. బాల బాలికలు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్



అధ్యక్షుడు బి.గోపాలము మాట్లాడుతూ బాలబాలికలు చదువుతోపాటు క్రీడల రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని బాల బాలికలు వినియోగించుకొని క్రీడల్లో మెరుగైన శిక్షణ పొంది రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడల్లో రాణించి గ్రామానికి కీర్తి ప్రతిష్ఠ పెంచాలని అన్నారు. క్రీడలకు, క్రీడాకారులకు పూర్తి సహకారం అందిస్తానని బి.గోపాలం తెలిపారు. కోచ్ పిఈటి జయమ్మ మాట్లాడుతూ అథ్లెటిక్స్ వేసవి క్రీడా శిక్షణ శిబిరం ఈ నెల 30 వరకు కొనసాగుతుందని, బాలబాలికలు అధిక సంఖ్యలో పాల్గొని అథ్లెటిక్స్ క్రీడల్లో శిక్షణ పొందాలని అన్నారు. క్రీడా పాఠశాల కొరకు 4వ తరగతి, 5వ తరగతి బాల బాలికలకు క్రీడా పాఠశాలకు సంబంధించిన క్రీడాంశాలలో మెరుగైన శిక్షణ ఇచ్చి, క్రీడా పాఠశాలకు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల బాలికల తల్లిదండ్రులు కృష్ణయ్య , అశోక్, లక్ష్మారెడ్డి, రమేష్, శ్రీహరి, నరేందర్, లక్ష్మన్న, పరుశురాం, హరికృష్ణ, తిరుమలేష్, రవి, శివ పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో రేణుక ఎల్లమ్మ తల్లిని పూజించిన వీపనగండ్ల గ్రామస్తులు!

వీపనగండ్ల, మే 2 (జనం సాక్షి)

వీపనగండ్ల మండల కేంద్రంలో ప్రాచీన సాంప్రదాయ ఆచారాలతో ఎల్లమ్మ తల్లిని గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో కొలిచారు. కొన్ని ఏళ్లుగా సాంప్రదాయ పద్ధతిలో అమ్మవారిని పూజిస్తారు. ఎల్లమ్మ తల్లిని పూజించడం వలన ఆయురారోగ్యాలతో చూస్తుందని, కోరిన కోరికలను నెరవేరుస్తుందని నమ్మకంతో గ్రామస్తులు ప్రతి సంవత్సరం ఎల్లమ్మ తల్లికి పూజలు నిర్వహించుకున్నారు. అనాదికాలం నుండి వస్తున్న ఈ సాంప్రదాయము మూడు రోజులపాటు రేణుక ఎల్లమ్మ తల్లిని భక్తులు పూజిస్తారు. మూడు రోజులపాటు నిష్ఠ నియమాలతో అదేవిధంగా బైండ్ల వారి రేణుక ఎల్లమ్మ కథలతో పాటు, భక్తుల పూనకాలతో, యువకుల ఆనందోత్సవాల మధ్య బాణసంచా కాలుస్తూ రేణుక ఎల్లమ్మ తల్లిని ఊరేగించడం జరిగింది. గ్రామస్తులతోపాటు గ్రామస్తుల బంధువుల కోలాహలం తో గ్రామం సందడిగా మారింది.



## ఆరగిద్ద - గట్టు బస్సుకు తప్పిన ప్రమాదం

మల్దకల్ మే 2 (జనం సాక్షి)

మండల పరిధిలోని గురువారం మద్దెలబండ నుండి మల్దకల్ దారి మధ్యలో ఉన్న బ్రిడ్జ్ దగ్గర చిన్న చిన్న గుంతల వల్ల బస్ మొత్తం టైర్లపై బాడీ అనుకోవడం వలన బ్రిడ్జ్ డివైడర్కు బస్సు తాకి కాలువలో పడబోతు ఉండగా డ్రైవర్ చాకచక్యం వల్ల బస్ కంట్రోల్ చేసి ఎవరికి ఏ ప్రమాదం జరగకుండా ప్రమాదం నుండి బయట పడ్డారు. ఈ ప్రమాదం జరిగినప్పుడు బస్సులో మొత్తం 131 ప్రయాణికులు ఉన్నారు.బ్రిడ్జ్ ను తాకడం వలన లెఫ్ట్ సైడ్ బంపర్ బెండై అయింది.టైర్ డామేజ్ కావడం జరిగింది కానీ ఎవరికి ఏ ప్రమాదం జరగలేదు కేవలం బస్సుకు మాత్రమే డామేజ్ అయింది.లెఫ్ట్ సైడ్ ఫ్రంట్ వీల్ బస్ బాడీ అనుకొని టైర్ డ్యామేజ్ అవుతుంది రన్నింగ్లో టైర్ కు డ్యామేజ్ అవుతుంది.పెద్ద ప్రమాదం తప్పడంతో అందరూ ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రజలను మోసం చేసే పార్టీలకు ఓటుతో గుణపాఠం చెప్పాలి

**బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు**

అలంపూర్ మే 2( జనం సాక్షి)

ప్రజలను మోసం చేసే రాజకీయ పార్టీలకు గుణపాఠం చెప్పాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు.లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన గురువారం ఇటిక్యాల మండల పరిధిలోని ఉదండాపురం, సాతర్ల, వావిలాల గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ముఖ్యమైన బహుజన్ సమాజ్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కలిసి ఎన్నికలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు ద్వారా ప్రజలను మోసం చేసే కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ లాంటి పార్టీలకు గుణపాఠం చెప్పాలన్నారు. ఎన్నికలు ఉన్నప్పుడే ప్రజల ముందుకు వచ్చి శూష్క హామీలను వాగ్దానాలను



ఇచ్చే రాజకీయ పార్టీలను ప్రశ్నించాలన్నారు. విద్య, వైద్యం, ఉపాధి ఇవ్వని ప్రభుత్వాలను గద్దెదింపాలన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటులో బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి బీసమొల్లా యేసేపు మద్దతునిచ్చి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వావిలాల భాస్కర్, ఉదండాపురం భాస్కర్, ఇసాక్ మరియు ఇతరులు పాల్గొన్నారు.





## సూక్ష్మ పరిశీలకులు రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

గద్వాల నడిగడ్డ, మే 2 (జనం సాక్షి)

మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా నాగర్ కర్నూలు పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేశ్ జైవన్షి ఆధ్వర్యంలో వనపర్తి ఐడి ఒసిలోని ఎన్ఐసి కేంద్రంలో వనపర్తి, గద్వాల జిల్లాలకు సంబంధించిన మైక్రో అబ్జర్వర్ లను వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్, గద్వాల అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ సమక్షంలో రెండవ విడత రాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్డిఎం అయ్యప్ప రెడ్డి, ఈ – డియం శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు



మల్దకల్ మే2(జనం సాక్షి)

మల్దకల్ మండల కేంద్రంలో 327 యూనియన్ ఆర్గనైజింగ్ రాష్ట్ర సెక్రెటరీ బి.వెంకట్రాములు ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా స్థానిక సబ్ స్టేషన్ ఆవరణలో అంతర్జాతీయ కార్మిక జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా 327 యూనియన్ ఆర్గనైజింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ రాములు మాట్లాడుతూ,శ్రమ జీవులకష్టానికి ప్రతిఫలం దక్కిన రోజు అని కార్మికుల ఐక్యమత్యానికి బలం చేకూరిన రోజు అని అన్నారు.కార్మికులకు రోజుకు 8గంటల పని ప్రకటిస్తూ,తగిన వేతనం కార్మికులకు అందిన గొప్ప రోజుఇది కార్మికుల విజయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్ పెక్టర్ డివిజన్ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ పురుషోత్తం, లైన్మెన్ లు బొజ్జయ్య, మురళీ, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్, లైన్మెన్ చందు, సెక్షన్ ప్రెసిడెంట్, ఆర్టిజన్స్ ఆపరేటర్ లు సాయినాథ్ రెడ్డి, నర్సప్ప, గోపాల్ రెడ్డి, స్పాట్ బిలర్లు రాం గోపాల్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## వేసవి క్రీడా శిక్షణ శిబిరం

నారాయణపేట మండలం మే 2 (జనం సాక్షి)

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ గ్రౌండ్లో ఉచిత వాలీబాల్ వేసవి క్రీడ శిక్షణ శిబిరం ఎస్ఓ శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బాలకృష్ణ డీఎస్ఓ భాను ప్రకాష్ ప్రారంభించినారు. ఈ వేసవి శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాయినాథ్ అనంతసేన పీఈటీ సీనియర్ క్రీడాకారులు రామకృష్ణారెడ్డి, వెంకటప్ప, కనకప్ప, కోచ్ రమేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## వాహన తనిఖీల్లో 85,500/- రూపాయలు పట్టివేత

కృష్ణ మే 02 (జనం సాక్షి)

పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున కృష్ణ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని 167 సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద గురువారం కేంద్ర సాయుధ బలగాలు, పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించగా రాయచూర్ నుండి బాల్ చెడ్కు వెళుతున్న సమయంలో సాకలి లింగప్ప తండ్రి పేరు నాగప్ప కర్నాటక గ్రామానికి చెందిన వ్యక్తి కెఎ28సి6052 వాహనం పైన వస్తుండగా క్షుణంగా తనిఖీ చేయగా 85,,500/- రూపాయలు పట్టుకోవడం జరిగింది అట్టి డబ్బులకు ఎలాంటి రసీదు లేనందున వాటిని గ్రీవియస్ కమిటీకి అప్పగించడం జరిగిందని ఎస్సై నవీద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు 50 వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లారాదని ఒకవేళ



తీసుకువెళ్తే వాటికి సంబంధించిన తగిన పత్రాలు కలిగి ఉండాలని లేనియెడల అట్టి రూపాయలను సీజ్ చేసి గ్రీవియస్ కమిటీకి అప్పగించడం జరుగుతుందని ఎస్సై నవీద్ తెలిపారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ బాలరాజు, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ పవన్ కుమార్, సుదర్శన్ గౌడ్ కానిస్టేబుల్, పోలీసులు, (ఐటిబిపి)సాయుధ బలగాలు పాల్గొన్నారు.



## తిరుపతిలో అఖండ భజనలో పాల్గొన్న రామాపురం గ్రామ భక్తులు

గద్వాల నడిగడ్డ, మే 2 (జనం సాక్షి)

జోగులాంబ గద్వాల జిల్లాలోని వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన శివ కేశవ భజన మండలి భక్తులు గురువారము తిరుమల తిరుపతి దేవస్థానం నందు అఖండ హరినామ కీర్తనలో పాల్గొన్నారు.గురువారం మధ్యాహ్నం 12 నుండి 1:30 వరకు శివ కేశవ భజన మండలి రామాపురం వారు తిరుమల తిరుపతి దేవస్థానం నందు అఖండ హరినామ సంకీర్తన భాగంగా భజన చేయడం జరిగిందనీ, భజన భక్తులు తెలిపారు. గతంలో కూడా పలుమార్లు తిరుమల తిరుపతి దేవస్థానం అఖండ భజనలో పాల్గొన్నామని, ఇక్కడే కాక కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పలు జిల్లాలలో పాల్గొంటున్నామని వారు తెలిపారు.



## విద్యార్థినిలను సన్మానించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్ మే 02 (జనం సాక్షి)**

పదవ తరగతి పరీక్షల్లో 10/10 జీపిఎ పాయింట్స్ సాధించిన శాంతినికేతన్ పాఠశాల విద్యార్థిని మౌనిక ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఘనంగా సన్మానించారు. అనంతరం 9.5 పాయింట్స్ సాధించిన నందిని, రాజేశ్వరి, వెన్నెల, వి. విష్ణు, రాజారత్నం, గౌతమ్, బి.విష్ణుమూర్తి, ప్రవీణ్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న పోటీ ప్రపంచంలో మీరంతా కూడా మంచి స్థాయిలో ఉండి మన ప్రాంతానికి మీ పాఠశాలకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపల్ చారి, కరెస్పాండెంట్ రోహిణి మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## మాదిగలకు కాంగ్రెస్ వ్యతిరేకం

### ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రాజు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

తెలంగాణలో కాంగ్రెస్ మాదిగలకు వ్యతిరేకమని మాదిగల హక్కులు హరిస్తున్నదని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు జిల్లా సమన్వయ కర్త రాజు, ఉమ్మడి జిల్లా సమన్వయ కర్త బాలరాజు అన్నారు. గురువారం నారాయణపేట ఎస్సీ వాడలోని కమ్యూనిటీ హాల్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మాదిగలకు న్యాయం చేకూర్చే ఉషా మెహ్రా కమిటీ నివేదికను తొక్కి పెట్టిందని దాంతో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. గతంలో దొర పాలన సాగితే ఇప్పుడు రెడ్డి పాలన నడుస్తోందని అన్నారు.లోక సభ ఎన్నికల్లో మాదిగలకు సీట్లు కేటాయించకుండా ప్రాతినిధ్యం లేకుండా కుట్ర చేశారని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్న బిజెపి రెండు లోకసభ సీట్లు కేటాయించిందని అన్నారు. లోకసభ ఎన్నికల్లో బిజెపికి మాదిగలు మద్దతు ఇవ్వాలని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ అభ్యర్థి మొహమ్మద్ సద్దాం

**రాయికోడ్ రూలర్ మే 02 (జనం సాక్షి)**

మండల కేంద్రమైన రాయికోడ్ మండల రిపోర్టర్ విట్టల్ వివాహానికి జహీరాబాద్ ఇండిపెండెంట్ ఎంపీ అభ్యర్థి మొహమ్మద్ సద్దాం విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహమహొత్సవ శుభాకాంక్షలు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఓట్ల కోసమే దేవుళ్ళ మీద ప్రమాణాలు

- పేదల కోసం కమ్యూనిస్టుల జీవితాలు త్యాగం
- పేదల సుఖ సంతోషాలు కోరేపార్టీ సిపిఎం
- భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జాంగిర్



**కొమురవెల్లి మే 02 (జనం సాక్షి)**

మర్రి ముత్యాల అయినా పూర్ గ్రామాలలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కా రాములు, ఎండి అబ్బాస్, సిద్దిపేట, జనగామ జిల్లా కార్యదర్శులు ఆముదాల మల్లారెడ్డి, మోకు కనకరెడ్డిల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాంగిర్ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం లో ఎంపీలుగా గెలిచిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బూర నర్సయ్య గౌడ్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి గెలిచి భువనగిరి కి ఏం చేశారని, మల్లా గెలిస్తే ఏం చేస్తారని వీళ్లకు ఈ ప్రాంత సమస్యలు తెలుసా అని ప్రశ్నించారు. ఒక్కసారి సిపిఎం పార్టీ నీ గెలిపిస్తే చేర్యాల నియోజకవర్గాన్ని సాధించేందుకు పోరాటం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు కనీసం ఇల్లు ఇవ్వలేదని తెలంగాణలోనీ 18 జిల్లాల్లో పేదల కోసం గుడిసెలు వేయించి వారికి గూడు నిర్మించుకునే ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఇప్పుడు ఐదు లక్షలు ఇస్తామంటుంది ఇళ్ల స్థలాలు లేని పేదలకు స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదల సుఖ సంతోషాలను కోరుకునేది, పేదల కోసం ఆస్తులను, జీవితాలను త్యాగాలు చేసిన పార్టీగా సిపిఎం చరిత్రలో నిలిచిపోయిందని అలాంటి పార్టీ గెలిస్తే పేదలకు న్యాయం జరుగుతుందని ఓట్లు వేరే పార్టీలకువేసి పోరాటాలు మేము చేస్తే సమస్యలు పరిష్కారం కావన్నారు. 70 ఏళ్లుగా ఇతర పార్టీలను గెలిపిస్తున్నారని డబ్బులు తీసుకుని ఓట్లు వేస్తే పేదల బ్రతుకులు మారవని, డబ్బున్నోడు గెలిస్తే వాడి ఆస్తులు కాపాడుకోవడానికి పనిచేస్తాడని ప్రస్తుతం పార్లమెంటులో 370 మంది ఎంపీలు శతకోటీశ్వరులు ఉన్నారని వారంతా పేదలను పట్టించుకోరని, 306 మంది ఎంపీల మీద వివిధ రకాల కేసులు ఉన్నాయని, పార్లమెంటుకు నిజాయితీపరులు, పోరాటాలు, ప్రజల కష్టాలు తెలిసినవాడు పార్లమెంటుకు పోవాలని పేదల పార్టీ సిపిఎం నుండి గెలిపిస్తే పేదల కోసం గళం విప్పుతాడని ఒక్కసారి సిపిఎం పార్టీని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం అడివయ్య, మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు నక్కల యాదవరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండిశశిధర్, గోపాలస్వామి, భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు తాడూరు రవీందర్, సర్పంచ్ అత్తినిశారద, దాసరిప్రశాంత్, తేలు ఇస్తారి, వు ల్లంపల్లి నరసవ్వ, సాయిలు, సురేందర్ రెడ్డి, బాలరాజు, దేవకుమార్ ,లావణ్య, విగ్నేశ్వరి, నవనీత, పద్మ, కర్రోళ్లఎల్లయ్యతదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీలలో బంగారు, వెండి పతకాలు సాధించిన విద్యార్థులు



**మక్తల్ మే 02 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మంచి క్రీడా స్ఫూర్తిని కనబరిచి బంగారు, వెండి పథకాలను సాధించినట్లు కరాటే వ్యవస్థాపకులు సలాం బిన్ ఉమర్ తెలిపారు. వీరిని ఉద్దేశించి ఈరోజు మక్తల్ లో ప్రశంసా పత్రాలు మరియు మెడల్స్ తో ఘనంగా సన్మానించడం జరిగింది. కరాటే వ్యవస్థాపకులు సలాం బిన్ ఉమర్ మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ న వనపర్తిలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మఖ్తల్ డ్రై గన్ షోటో ఖాన్ కరాటే డు - స్పోర్ట్స్ విద్యార్థులు మంచి క్రీడా స్ఫూర్తిని కనబరిచి బంగారు వెండి పథకాలను సాధించినట్లు తెలిపారు. కరాటే నేటి కాలంలో చాలా అవసరం, ఈ కరాటే స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ లో ఉండడం మన అదృష్టమని వాళ్ళ అన్నారు. కరాటే నేర్చుకోవడం వలన సమాజంలో క్రమశిక్షణ, గౌరవము, మరియు శారీర దారుఢ్యం పెరుగుతుందన్నారు. ప్రతీక, శంకర్ బంగారు పతకం, మాయ వెండి పతకం సాధించినట్లు తెలిపారు. అనంతరం ప్రశంసా పత్రాలు మరియు మెడల్స్ తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరాటే చీఫ్ ఎగ్జామినర్ అమ్రేష్, రేడియంట్ పాఠశాల డైరెక్టర్ అంజిరెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, టోర్నమెంట్ ఇంచార్జ్ ఎండి సలీం, కే. అంజన్న ప్రసాద్, బ్లాక్ బెల్స్ ప్రతీక,అన్సారి, ధరణి, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అరేపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు

**హుస్నాబాద్, మే02 (జనం సాక్షి)**

హుస్నాబాద్ అరేపల్లిలో గురువారం పోచమ్మ తల్లి బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఆరేపల్లి ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. శివస త్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు అలరించాయి. ఉదయం నుంచే పోచమ్మ తల్లి దేవాలయానికి భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. వర్షాలు సమృద్ధిగా కురువాలని, పంటలు బాగా పండాలని ప్రజలు వేడుకున్నారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, చైర్మన్ ఆకుల రజిత, వైస్ చైర్మన్ ఐలేని అనిత, వార్డ్ కౌన్సిలర్లు, అన్ని కులాల అధ్యక్షులు హాజరయ్యారు.



## పేటలో పిల్లల యోగ విజ్ఞాన శిబిరం ప్రారంభం

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట పట్టణంలో గురువారం ఉదయం 6.00 గంటలకు విశ్వ మానవత సేవా సంస్థ వ్యవస్థాపకులు అల్లూరి శ్రీనివాస్ చౌదరి పిల్లల యోగా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణలో విద్యార్థులకు సూర్య నమస్కారాలు ఆసనాలు ప్రాణా యామములు నైతిక విలువలు జీవిత పరమార్ధం జీవిత లక్ష్యం స్వామి వివేకానంద జీవిత ఆశయం మొదలైన విషయాల పట్ల అవగాహన కల్పించారు.ఈ నెల రోజుల శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులు ఎక్కువ మొత్తంలో పాల్గొని విజయవంతం చేయలని కోరారు.పిల్లలు యోగా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం ఈనెల చివరి వరకు సిటిజన్స్ క్లబ్ యోగా సెంటర్ నందు నిర్వహించబడునని పతంజలి యోగా సమితి అధ్యక్షులు సురేష్, సభ్యులు రాజేంద్ర లాగోటి వెంకటేష్ బలవీర్ యశ్వంత్ మల్లికార్జున్ సంజీవరెడ్డి శ్రీనివాస్ తెలిపారు.ఆసక్తిగల తల్లిదండ్రులు ఈ ప్రత్యేక పిల్లల వేసవి యోగ విజ్ఞాన శిబిరానికి తమ పిల్లలను పంపించి పిల్లలు సంపూర్ణ ఆరోగ్యవంత అయ్యేటట్టు పాటుపడాలని సూచించారు..

## బీజేపీలోకీ జోరుగా చేరికలు

**శివ్వంపేట మే 2 (జనం సాక్షి):**



ఉమ్మడి శివ్వంపేట మండల పరిధిలోని గౌతోజీగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు, యువకులు భారీ ఎత్తున గురువారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మురళి యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలో మరోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వమే కొలువు తీరబోతుందని పేర్కొన్నారు. ఆ తర్వాత పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ రమణ రావు, మండల అధ్యక్షులు పెద్దపులి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోడ రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శులు అశోక్ సాదుల, సుదర్శన్, నాగరాజు, స్వామి, అనీల్, సురేష్, నరేష్, భారత్, జశ్వంత్ ఆంజనేయులు, మహేష్, పి.మహేష్, శ్రీకాంత్, నాగరాజు, సురేష్, నరేష్ పెంటేష్, విష్ణు, శ్రీకాంత్, శేఖర్, హజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నీలం మధుకు లక్ష మెజారిటీ పక్కా

## మెదక్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం







- **సిద్దిపేటకు శనిలా కేసీఆర్ హరీష్ రావు**
- **భూములు లాక్కున్నోడు కావాలా? ప్రజల మధ్యలో ఉన్న అభ్యర్థి కావాలో.. ఆలోచించండి**
- **సిద్దిపేటలో రోడ్ షో.. కార్నర్ మీటింగ్‌లో సీఎం రేవంత్ రెడ్డి**

పటాన్ చెరు/సిద్ధిపేట (జనం సాక్షి)

మెదక్ పార్లమెంట్ నుంచి బలహీనవర్గాల బిడ్డ నీలం మధు ముదిరాజ్ ను పార్టీ అధిష్టానం బరిలోకి దించింది అని, పార్టీ కార్యకర్తల త్యాగాల వల్లనే మెదక్ పార్లమెంట్ లో కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ఎన్నికల ప్రచారంలో భాగంగా సిద్ధిపేటలో నిర్వహించిన రోడ్ షో కు ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సిద్ధిపేట బస్టాండ్ చౌరస్తా కార్నర్ మీటింగ్ లో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. లక్ష మెజారిటీతో అభ్యర్థి నీలం మధు గెలవబోతున్నాడని ధీమా వ్యక్తం చేశారు. రైతుల భూములు గుంజుకొని మల్లన్న సాగర్ కట్టిన వారు కావాలా? లేక బడుగు బలహీన వర్గాల బిడ్డ కావాలా? అని ఆలోచన చేయాలన్నారు. రైతులపైన అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపించిన చరిత్ర వెంకట్రామిరెడ్డిదని దుయ్యబట్టారు.



భూములు గుంజుకొని ఈ ప్రాంతాన్ని కొల్లగొట్టింది వెంకట్రామి రెడ్డి కాదా..? ఆయనకు ఈ ప్రాంతంలో డిపాజిట్ రాకుండా చేయాలన్నారు. 45 ఏళ్ల నుంచి సిద్దిపేట నియోజకవర్గంలో మామ ,అల్లుడు శని లా పట్టి పీడిస్తున్నారని పేర్కొన్నారు. సిద్దిపేట ప్రజలను పట్టి పీడిస్తున్న బ్రహ్మ రాక్షసుల నుంచి విముక్తి చేయడానికే ఈ గడ్డమీదకు వచ్చానని ఘాటుగా విమర్శించారు. 1980లో ఇందిరాగాంధీ ని గెలిపించి ప్రధానిని చేసిన చరిత్ర మెదక్ ది అని, ఇందిరమ్మ మెదక్‌కు అనేక పరిశ్రమలు తీసుకువచ్చిందని గుర్తు చేశారు. ఇందిరా గాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంట్ నుంచి బలహీన వర్గాల బిడ్డకు కాంగ్రెస్ అవకాశం చిందని సీఎం తెలిపారు. సిద్దిపేట గడ్డ పైన మూడు రంగుల జెండా ఎగరకపోతే శాశ్వతంగా బానిసలుగా బతకాల్సి వస్తుందన్నారు. దొరల గడిలను బద్దలు కొట్టాలంటే నీలం మధు ముదిరాజ్ గెలవాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్ షో, మీటింగ్ కు చేసిన అశేష జన వాహిని చూస్తే నీలం మధు గెలుపు ఖాయమన్న నమ్మకం తనకు కలిగిందన్నారు.

### ఆగస్టు 15న సిద్దిపేట ప్రజలకు విముక్తి..

హరీష్ రావు రాసి పెట్టుకో కొమురవెల్లి మల్లన్న సాక్షిగా ఆగస్టు 15 లోగా రుణ మాఫీ చేసే బాధ్యత తనదేనని సీఎం స్పష్టం చేశారు. ఆగస్టు 15 నాడు సిద్దిపేట ప్రజలకు శనీశ్వర్ రావుకు విముక్తి కల్గబోతోం దన్నారు. సిద్దిపేటకు మళ్లీ వస్తా.. కొత్త ఎమ్మెల్యే ను గెలిపిస్తా.. లక్ష మందితో సిద్దిపేటలో ఇదే చౌరస్తాలో సభ పెడతా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు కొండా సురేఖ, ఏఐసిసి జనరల్ సెక్రెటరీ అద్దంకి దయాకర్, నిర్మలా జగ్గారెడ్డి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, సిద్దిపేట డిసిసి అధ్యక్షులు తూముకుంట నరసింహారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ, మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ టిసిసి అధ్యక్షులు ఆంజనేయులు, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఆవుల రాజిరెడ్డి, మదన్ రెడ్డి ఎలక్షన్ రెడ్డి, కాటా శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## మాధవనేని రఘునందన్ రావు విజయం ఖాయం



**ముత్యాల శ్రీనివాస్**

**దౌల్తాబాద్ మే 2(జనం సాక్షి)**

బిజెపి మెదక్ అభ్యర్థి, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే, మాధవనేని రఘునందన్ రావు గెలుపు ఖాయమని బిజెపి దుబ్బాక నియోజకవర్గ నాయకులు ముత్యాల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రమైన దౌల్తాబాద్, మండల పరిధిలో సూరంపల్లి, కోనపూర్, దీపాయంపల్లి గ్రామలలో ఉపాధి హామీ పనులు చేస్తున్న వారికి మజ్జిగ ప్యాకెట్లు ఇచ్చి కమలం గుర్తుకు ఓటేసి రఘునందన్ రావు ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ బిజెపి అభ్యర్థి,దుబ్బాక మాజీ ఎమ్మెల్యే, మాధవనేని రఘునందన్ రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్లమెంటు ఎన్నికల్లో 400 పైగా సీట్లు కైవసం చేసుకుంటామని వారు ధీమా వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంచమి స్వామి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు తుమ్మల గణేష్, మాజీ ఉపసర్పంచ్ బొల్లం స్వామి, బీజేపీ నాయకులు మార్కంటి నర్సింలు, రమేష్ గౌడ్, మొద్దు రాజు, కురుమ గణేష్,కుమ్మరి ఆంజనేయులు, చిక్కుడు స్వామి, చాకలి రాములు, బోరింగ్ శ్రీనివాస్, ఏలూరి నర్సింలు, మల్లేశం,యాదయ్య, మల్లేశం, స్వామి, నవీన్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను నమ్మొద్దు బీజేపీ మాయలో పడొద్దు

**మాజీ శాసనసభ్యులు డా.రసమయి బాలకిషన్**

**బెజ్జంకి, మే 2, (జనం సాక్షి):**

మండల కేంద్రంలో గురువారం కల్లెపల్లి, గుగ్గిళ్ల, బెజ్జంకి గ్రామాల్లో కారు గుర్తుకి ఓటు వేసి కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్ కుమార్‌ని గెలిపించాలని మానకొండూర్ మాజీ శాసనసభ్యులు డా.రసమయి బాలకిషన్ విస్తృత ప్రచారం చేశారు. ఆరు గ్యారంటీలని నెరవేర్చని కాంగ్రెస్ ను నమ్మొద్దు, కులమత విద్వేషాలను రెచ్చగొట్టే బిజెపి మాయలో పడొద్దు అంటూ ఉపాధి హామీ కూలీలకు వివరించారు. కరీంనగర్ అభివృద్ధి బోయినపల్లి వినోద్ కుమార్‌తోనే జరిగిందని మళ్లీ గెలిపిస్తే మన కోసం మన అభివృద్ధి కోసం కేంద్రంతో కొట్లాడి నిధులు తీసుకువచ్చి పనులు చేసే సత్తా ఉన్న నాయకుడని అన్నారు. మాయ మాటలు చెప్పే బిజెపి,కాంగ్రెస్లకు ఓటు వేస్తే మన ఓటు వృధా అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లింగాల నిర్మలలక్ష్మణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కచ్చు చంద్రకళ రాజయ్య, పార్టీ మండల అద్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి,గుబిరె మల్లేశం, సోషల్ మీడియా ఇంచార్జి ఎల శేఖర్ బాబు,పట్టణ అద్యక్షులు వంగల



నరేష్,మాజీ ఉప సర్పంచ్లు గుగ్గిళ్ల తిరుపతి, పుర్మ జగన్, యూత్ అద్యక్షులు బిగుల్ల మోహన్,గణపురం తిరుపతి, మేకల శ్రీకాంత్, గ్రామ శాఖ అద్యక్షులుబుర్ర ప్రభాకర్, కొంకటి సురేష్, విద్యార్థి విభాగం నియోజకవర్గ నాయకులు పొట్లపెల్లి శివక్రిష్ణ, బిగుల్ల దుర్గ సుదర్శన్, మామిడ్ల తిరుపతి, పైడి గణేష్, అయిలేని నర్సింహారెడ్డి, దొంతరవేణి ఓదెలు,సంగ నరేష్,వాసీమల్ల రమేష్, తిప్పారపు మహేష్, అడుకని వెంకటేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## వెలిచాల రాజేందర్ రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**కోహెడ మే 02 (జనం సాక్షి):**

కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా వెలిచాల రాజేందర్ రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని తంగళ్ళ పల్లి, గుండారెడ్డి పల్లి, శనిగరం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ధర్మయ్య ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాబోయే రోజుల్లో పార్టీ హామీలు మనకు జరగాలంటే తప్పకుండ కాంగ్రెస్ పార్టీకీ ఓటు వేసి అలాగే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, నాయకులు బండిపల్లి నారాయణ గౌడ్, పాము శ్రీకాంత్, చిగిరి కొమురయ్య,చుక్క లింగం, మీడియా ఇంచార్జి అబ్దుల్ రఫీ, రాజు, అలాగే ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నాయకులు అలాగే కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇనుప సామాగ్రి దొంగిలించిన కేసులో ముగ్గురు అరెస్ట్

**తూప్రాన్ మే 2 (జనం సాక్షి) :**

గత నెల 7న ముప్పిరెడ్డిపల్లి గ్రామ శివారులోని మూతబడి బిఎస్ కంపనిలో నుండి దాదాపు (200) కిలోల ఇనుప సామగ్రిని దొంగిలించిన కేసులో, ముగు ్గరు నిందితులను అరెస్టు చేసినట్లు మనోహరాబాద్ ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఎస్సై కరుణాకర్ రెడ్డి. దండుపల్లి చౌరస్తా వద్ద సిబ్బందితో తని ఖీలు చేస్తుండగా కంపనిలోదొంగిలించిన (200) కిలోల ఇనుప సామగ్రితో నేరస్తులు కుంట రాజు కుంట స్వామి గరికపాటి శరత్ రంగాయ్ పల్లి, నేను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద 200 కిలోల ఇనుప సామాగ్రి తో పాటు ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మనోహరాబాద్ వైపుకు వస్తుండగా పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## ఆదర్శ పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత

### ప్రధాన మాతాజీ రజిని కుమారి

**రాయికోడ్ రూలర్ మే 02 (జనం సాక్షి)**



మండల కేంద్రమైన రాయికోడ్‌లో గల ఆదర్శ పాఠశాలలో నిన్న వెలువడిన పదవ తరగతి ఫలితలలో 97మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా 97మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగింది. ముప్పై మంది విద్యార్థులకు 1ఎగ్రేడులు, 2ఎగ్రేడులు 43మంది విద్యార్థులకు రావడం జరిగింది. ఫలితల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. ఈ ఫలితల వెనుక విద్యార్థుల శ్రమ,ఉపాధ్యాయుల కృషి దాగి ఉంది అని ప్రధాన మాతాజీ రజిని కుమారి తెలిపారు.

# ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి

- **శిక్షణలో వచ్చే సందేహాలను వెంటనే నివృత్తి చేసుకోవాలి**
- **ఈనెల 2,3 తేదీలలో హెూమ్ ఓటింగ్**
- **ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**
- **జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**




**సంగారెడ్డిబ్యూరో, మే 2 (జనం సాక్షి):**

ఎన్నికల నిర్వహణ కోసం సిబ్బందికిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని ఎన్నికల సజావుగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ ఆఫీసర్లు సహాయ పోలింగ్ ఆఫీసర్ల కు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్ని కల అధికారి/కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడారు. ఈ నెల 7, 8 తేదీలలో పోలింగ్ అదనపు పోలింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మొదటిరోజు శిక్షణలో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని అన్ని శాసనసభ నియోజకవర్గ కేంద్రాలలో మొదటి రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈనెల 2,3 తేదీలలో హెూమ్ ఓటింగ్ నిర్వహించినట్లు తెలిపారు హెూమ్ ఓటింగ్ నిర్వహణ కోసం 132 మంది సిబ్బందిని నియమించగా శిక్షణకు 128 మంది హాజరయ్యారు అన్నారు. వీరందరూ సంబంధిత ఏఆర్ఓలకు గురువారం రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం వయోవృద్ధులు వికలాంగులు నడవలేని స్థితిలో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారి కోసం హెూమ్ హెూమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించిందన్నారు హెూమ్ ఓటింగ్ కార్యక్రమం విజయవంతం కోసం సిబ్బంది బిఎల్వోల సహాయంతో పనిచేయాలని సూచించారుఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగం మాక్ పోలింగ్ నిర్వహణ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలో తరచూ వచ్చే సమస్యలు వాటి పరిష్కార మార్గాలు వివి ప్లాట్లు సీలింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల సీలింగ్ తదితర అంశాలపై ఎన్నికల సిబ్బందికి రెండు విడుదలలో శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు శిక్షణను ఎన్నికల సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణా సమయంలో ఏవైనా సందేహాలు వస్తే మాస్టర్ ట్రైనర్లు ట్రేట్కనర్లను అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలి అన్నారు. 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా సిబ్బంది పని చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకట్రామ్ రెడ్డిని గెలిపించండి



**తూప్రాన్ మే 2(జనం సాక్షి)**

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పథకాలలో మహిళలకు ఉచిత ప్రయాణం తప్ప మిగతా ఏ ఒక్క పథకం అమలు కాలేదని మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు గౌడ్ సత్యనారాయణ గౌడ్‌లు తెలిపారు. గుండ్రెడ్డిపల్లి దాతర్ పల్లిలో ఉపాధి హామీ కూలీలకు ప్రచారం చేస్తున్న సందర్భంగా మాట్లాడారు. మహిళలకు 4000 పెన్షన్ ఇవ్వలేదని 2500 గౌరవభృతి ఇవ్వలేదని ఆర్టీసీ బస్సులలో మహిళలకు ప్రయాణమని చెప్పి పురుషులను తీవ్రంగా అవలంబించారని ధాన్యానికి 500 మద్దతు ధర ఇవ్వలేదని తెలుపుతూ కేసీఆర్ ప్రభుత్వ హయంలో అన్ని వర్గాలకు అన్ని పథకాలు అమలు చేశారని డిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జిల్లా కలెక్టర్గా పనిచేసిన అనుభవమున్న వెంకట్రామిరెడ్డి 100 కోట్లతో నిరుద్యోగులకు శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు ఇస్తానని హామీ ఇచ్చారని అతని గెలిస్తే యువతకు ఉపాధి దొరుకుతుందని ఉద్యోగాలు దొరుకుతాయని ఆయనను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన పథకాలపై గోవింద గోవింద అంటూ పాటల పాడి అందరిని సంతోషపరిచారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, రాజిరెడ్డి, శ్రీను, మల్లారెడ్డి, నరసింహారెడ్డి, సంతోష్ రెడ్డి, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



**చిన్న శంకరం పేట మే 2 (జనం సాక్షి)**

చిన్న శంకరంపేట మండలంలోని మాందాపూర్ చెన్నై పల్లి వెంకట్రావుపల్లి గ్రామాల లో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో భాగంగా చెప్పారు చెన్నై పల్లి లో బి ఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మల్లేశం యాదవ్‌కు ఇటీవల యాక్సిడెంట్లో ప్రమాదం జరిగి గాయపడ్డాడు ఆయనను పరామర్శించడం జరిగింది మరియు మాదాపూర్ లో కూడా పరామర్శించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జెడ్పిటిసి మాధవి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లూరి రాజు, ఎంపీటీసీ ప్రసాద్ గౌడ్, మాజీ సర్పంచ్ పూలపల్లి యాదగిరి, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు కాంగ్రెస్‌లో జోష్

### కాంగ్రెస్‌లో చేరిన 300 మంది పలు పార్టీల నేతలు

**తాండూరు మే 02 (జనం సాక్షి)**

తాండూరు కాంగ్రెసులో జోష్ వచ్చింది. కాంగ్రెస్ పార్టీలో గురువారం తాండూరులో 300 మంది పలు పార్టీలకు చెందినవారు చేరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం తాండూర్ నియోజక వర్గం పెద్దేముల్ మండలంతో పాటు మంబాపూర్ కందనెల్లి గ్రామాల్లో నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి బుయ్యపు మనోహర్ రెడ్డి, రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీకి చెందిన 300మంది కార్యకర్తలను కాంగ్రెస్ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మ వద్దని తెలిపారు. ఎన్నికల అనంతరం అన్ని గ్యారంటీలను అమలు చేసారని హామీనిచ్చారు. త్వరలో జరగబోయే పార్ల మెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు.



